# రోడ్డు భద్రతకు సమిష్టి కృషి చేయాలి

▪ మాసోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ




**మెదక్ టౌన్, జనవరి 22(సిరిన్యూస్):** రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం మెదక్ జూనియర్ కళాశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీని కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయకుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. రోడ్డు భద్రత నియమాలకు సంబంధించి ప్ల కార్డులు పట్టుకుని జూనియర్ కళాశాల నుండి రాందాస్ చౌరస్తా వరకు భారీ ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ప్రమాదాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై "ట్రాఫిక్ నిబంధనలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి".. 'హెల్మెంట్ ధరించడం మన ప్రాణానికి ఎంతో రక్షణ" అంటూ విద్యార్థినీ విద్యార్థుల నినాదాలతో పురవీధులు మారుమోగాయి. ర్యాలీ ప్రజల్లో చైతన్య దిశగా కొనసాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలి, ప్రాణం చాలా విలువైనదని రోడ్ భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. మోటార్ సైకిల్ మీద ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పకుండ హెల్మెట్ ను ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడింగ్, ఓవర్ టేకింగ్ చెయ్యరాదని చెప్పారు. తల్లి తండ్రుల చేతుల్లో విద్యార్థుల భవిషత్తు ఉంటుందన్నారు. మీ తల్లిదండ్రులకు బైక్ నడిపే టప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలని విద్యార్థులు చెప్పాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివిధ పాఠ్యాంశంగా చేర్చారని చెప్పారు. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కచ్చితంగా లెఫ్ట్ సైడ్ నుండి వెళ్ళాలని కోరారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధంలో మరణించిన దానికంటే కూడా రోడ్ ప్రమాదాలలో మరణించే వారి సంఖ్య ఎక్కువ ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

స్టూడెంట్ లైఫ్ నుండి రోడ్ భద్రత నియమాలు పాటించాలని కోరారు. స్కూల్ లో పాఠాలు నేర్చుకునేటప్పుడే రోడ్డు భద్రత నియమాలు నేర్చుకోవాలని కోరారు . పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియ మాల కోసం అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్. వెంకటస్వామి, ఆర్అండ్ బి ఈఈ సర్దార్ సింగ్, డీఎస్పీ ప్రసన్నకుమార్,, ఎంఈఓ నీలకంఠం, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీలేఖ, శ్రీనివాస్, సంబంధిత అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబితాలో పేర్లు రానివారు ఆందోళన చెందవద్దు

### మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్



**నర్సాపూర్, జనవరి 22 (సిరి న్యూస్):** ప్రజా పాలన వార్డు సభలు నిర్వహణలో భాగంగా బుధవారం పురపాలక సంఘం నర్సాపూర్ పట్టణ పరిధిలోని 06, 08, 10 మరియు 13 వ వార్డులలో నిర్వహించారు కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యవేక్షణలో వార్డు సభలు జరిగాయి కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన జాబితాలో ఉన్న లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు జాబితాలో లేని వారు మరల దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. పురపాలక సంఘం చైర్మన్ దుర్గప్ప అశోక్ గౌడ్ హాజరై.వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు మరియు రేషన్ కార్డులు పేరు నమోదు లేదా నూతన రేషన్ కార్డు కొరకు వార్డు సభల యందు లేదా మున్సిపల్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు సమర్పించాలని తెలియజేసినారు. ఈ వార్డు సభలలో మున్సిపల్ కమిషనర్ శ్రీ పి. రామకృష్ణ రావు మేనేజర్ శ్రీ వి.మధుసూదన్ వైస్ చైర్మన్ ఎండి నయుముద్దీన్ కౌన్సిలర్లు పంబల రామచందర్ , బుచ్చేష్ యాదవ్ స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ లింగం జూనియర్ సహాయకులు శ్రీనివాస్ ,వార్డు అధికారులు, పురపాలక సంఘం సిబ్బంది పాల్గొనడం జరిగిం

## ఎస్ ఆర్ కె యజమాని గాలిని పరామర్శించిన అయిత పరంజ్యోతి

**చేగుంట, జనవరి 22 సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న ఎస్ ఆర్ కె యజమాని గాలి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ తీవ్ర గాయాలైన విషయం తెలుసుకొని చేగుంట కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి బుధ వారం అతని సగృహంలో పరామర్శించి, అతని యోగ క్షేమాలు, ప్రస్తుత పరిస్థితి విషయాలు అడిగి తెలుసుకున్నారు.

# సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా ఏమైంది?

▪ ఇప్పుడు ఉగాది తరువాతనా?
▪ ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నమన్నారు
▪ ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతున్నారు
▪ సంగారెడ్డి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్



**సంగారెడ్డి, జనవరి 22(సిరిన్యూస్):** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వంపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మండిపడ్డారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా ఉండాలి .ఎకరంలోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి..వ్యవసాయ కూలీలకు ఇచ్చే రూ.12వేలు ఇవ్వాలి. 1 గుంట భూమి ఉన్న వారికి రూ.250 రైతు భరోసా కింద వస్తే.. భూమి లేని వారికి రూ.12వేలు వస్తున్నాయి. 1 గుంట భూమి ఉండటం వల్ల ఆ కూలి నష్టపోతున్నాడు.కాంగ్రెస్ సర్కార్ తప్పుకు దరఖాస్తుదారులకు సమాధా నం చెప్పలేక అధికారులు సతమతం .ప్రభు త్వాన్ని తిట్టిం చుకునే సభలుగా మారిన గ్రామ సభలు .మం త్రులతో పాటు ఎమ్మెల్యేను గౌరవిం చు కోవలసిన బాధ్యత ఉంది... ఎక్కడుంది ఆ గౌరవం...? ఇష్టారాజ్యంగా పరిపాలన కొనసాగి స్తున్నారు.ఏడాదికే తీవ్రమైన ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం.కాంగ్రెస్ నాయకుల తప్పులకు అధికారులు బలవుతు న్నారు.గ్రామాల్లో ప్రజలు అధికారులను నిల దీస్తున్నారు.రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలి.అక్కచెల్లమ్మలకు కెసిఆర్ ఇచ్చే లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. ..తులం బంగారం సంగతి. ..?మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామన్న హామీ ఏమైంది. ఎలక్షన్ల ముందు అందరికీ పరమాన్నమన్నారు. ఇప్పుడు అందరికీ పంగనామాలు పెడుతు న్నారు.వ్యవసాయ కూలీలందరికీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి... రేషన్ కార్డులు, ఇళ్లు ఇవ్వాలు, ఎస్సీ ఎస్టీ లకి ఇళ్ల కోసం ఆరు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి ఉన్నారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి



**సంగారెడ్డి, జనవరి 22 ( సిరి న్యూస్ ):** ఫతేఖాన్ దర్గా 140 ఉర్సు ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రార్థనలు చేశారు. తరవాత ఖవాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రతిసంవత్సరం లాగే ఈ సారి కూడా ఇక్కడ ఉర్సు కు వొచ్చానని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు సమద్ , సభ్యులు కౌన్సిలర్ షఫీ,కూన సంతోష్, మసూద్,మొయిద్, పర్వేజ్,రహ్మత్, తహెర్ పాషా, అమెర్, తదితరులు పాల్గొన్నారు

## నూతన క్రిమినల్ మేజర్ చట్టాల పుస్తకాలు అందజేత



సంగారెడ్డి, జనవరి 22 ( సిరి న్యూస్ ).ప్రముఖ న్యాయవాది మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ సంగారెడ్డి జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్లో ఉన్న గ్రంథాలయానికి నూతన క్రిమినల్ మేజర్ చట్టాలు అయిన భారతీయ న్యాయ సంహిత ( BNS), భారతీయ నాగరిక సురక్షా సంహిత ( BNSS ), భారతీయ సాక్ష్యముల చట్టము (BSA) మరియు వీటితోపాటు భారత రాజ్యాంగం (Constitution of Indian ) యొక్క నూతన పుస్తకాలను బార్ అసోసియేషన్ గ్రంథాలయం కోరకు గ్రంథాలయ కార్యదర్శి అంజనేయులు కి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో న్యాయవాదులు రంజిత్, మనోహర్, రాజశేఖర్, వెంకటేష్, శ్రీనివాస్, భాస్కర్, సుభాష్ చందర్, రవి కుమార్, దత్తాత్రి, అదిల్, శ్రీకాంత్, తులసిరాం, చందర్ నాయక్, విశ్వంబర్, రామకృష్ణ, చిత్ర, మహేశ్వరి మరియు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా న్యాయ స్థానంలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

▪ స్టేనో, టైపిస్ట్, రికార్డు అసిస్టెంట్ పోస్టులకు 25న రాత పరీక్ష
▪ జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్ పర్సన్ లక్ష్మి శారద

**మెదక్ ప్రతినిధి, జనవరి 22 సిరి న్యూస్:** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ మెదక్ నందు ఖాళీగా ఉన్న స్టేనో -టైపిస్ట్, రికార్డు అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు జిల్లా జిల్లా జడ్జ్ శ్రీమతి లక్ష్మిశారద ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇట్టి పోస్టుల భర్తీలకు ఈనెల 25వ తేదీన వ్రాత పరీక్ష ఉదయం 10:30 గం.ల నుండి 12 గం.ల వరకు నిర్వహింపబడుతుందని అన్నారు. పరీక్ష నిర్వహణ కొరకు హాల్ టికెట్ జారి చేశారు, అభ్యర్థుల యొక్క జాబితా ఆన్లైన్ లో ఇప్పటికే పొందపర్చనైనదని తెలిపారు. జాబితాలో ఉన్నవారిలో అభ్యర్థులు ఎవరికైనా హాల్ టికెట్ పోస్ట ద్వారా అందనిచో, తేదీ: 24.01.2025 నాడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయం మెదక్ నందు అభ్యర్థులు తమ యొక్క ఫోటోతో సహా ఏదైనా గుర్తింపు కార్డు చూపించి హాల్ టికెట్ జిరాక్స్ కాపీ తీసుకోగలరని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి తెలియజేసారు